వార్త | గురువారం 16 జూలై 2026 | I

# చిత్తూరు జిల్లా డిఇఓగా లక్ష్మీనారాయణ



## రెండు రోజుల్లో బాధ్యతల స్వీకరణ

చిత్తూరు, జులై 15 ప్రభాతవార్త:
జిల్లా విద్యాశాఖ అధికారిగా కె.లక్ష్మీనారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్ని రోజులుగా జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ఖాళీగా వుండటంతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎడిలుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఇన్‌ఛార్జి డిఇఓగా ప్రభుత్వం నియమించడంతో వారు అరకొరా విధులు నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో మళ్ళీ జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి స్థాయి అధికారిని నియమించకుండా ప్రభుత్వం ఫుల్ అడిషన్ ఛార్జీ డిఇఓగా కృష్ణా జిల్లా అన్‌గళూరు డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.లక్ష్మీనారాయణను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చిత్తూరు జిల్లా డిఇఓగా కె.లక్ష్మీనారాయణ రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# వైభవంగా శ్రీగంగమ్మ తల్లి జాతర...

రేణిగుంట జూలై 15 ప్రభాతవార్త



రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పద్మా నగర్ కొత్త కాలనీలో బుధవారం శ్రీ గంగమ్మ తల్లి ప్రథమ జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో కాలనీ ఆడపడుచు ముత్తైదువులు అమ్మ తల్లి ముంగిట పొంగళ్ళు పొంగించి, అంబళ్లు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. జి పాలెం మాజీ సర్పంచి రాణమ్మ కుమారుడు,బిజెపి జిల్లా నాయకుడు, ముదిరాజ్ సంఘం జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ ముదిరాజ్ ఆయన మిత్ర బృందంతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఎండిన చెరువులు... అడుగంటిన బోర్లు

## వేసిన పంటలు ఎండుతుండడంతో రోదిస్తున్న అన్నదాతలు



పూర్తిగా ఎండి బీటలు వారిన ముచ్చివోలు చెరువు, సగం ఎండిన పంటలతో దిక్కుతోచని రైతు

**ఎల్‌నినో ప్రభావం తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలను కుదేపిస్తుంది. ఇప్పటికే 41,43 సెల్సియస్ ఎండలతో భయభ్రాంతుల్ని చేస్తుంది.మూడు రోజులుగా దడపుట్టిస్తున్న ఎండలకు తోడు వడగాల్పులు ఉన్న నీటిని ఆవిరి చేసేస్తుంది. ప్రభుత్వం, వ్యవసాయశాఖ ఆదేశాలను, సూచనలను ఖాతరు చేయక వరి పంటను వేసిన రైతులు తల్లడిల్లుతున్నారు.కళ్ళెదుటే పంటలు ఎండుతుంటే కన్నీరు కార్చటం తప్ప చేయగల్గిందేమి లేదని అన్నదాతల ఆర్తనాదాలు. పశువుల నీటిని కూడా వాడేసిన రైతులు. పక్కరైతులు చేతులేత్తేశారు. శ్రీకాళహస్తి మండలంలో దయనీయ పరిస్థితి చోటు చేసుకుంది. స్వర్ణముఖి తీరంలో కూడా భుగర్భ జలాలు అడుగింటాయి. 150 అడుగుల లోతు బోర్లు కూడా అడుగంటాయి. వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన రైతులు లోబోదిబో అంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని అభ్యర్థిస్తున్నారు.**

శ్రీకాళహస్తి,జూలై 15 ప్రభాతవార్త
తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాలు పంటలకు ధాన్యాగారాలు. ఈ ప్రాంతాల్లో రబీ సీజన్‌లో సుమారు 32వేల ఎకరాల్లో వరి పంటను పండిచటం ఆనవాయితి. అలాగే ముందస్తు ఖరీఫ్‌లో వరి పంటతో పాటు కొన్ని వాణిజ్యపంటలను పండిస్తారు.అయితే ఈ సారి రైతులు ముందసు్త ఖరీఫ్ సీజన్‌లో కూడా అంచనాలకు మించి వరి పంటను వేసారు. వాతావరణ శాఖ ఈ సారి వర్షాలు తక్కువని ప్రకటిస్తున్నా ఖాతరు చేయక పంటలను వేసారు. అయితే మే మాసం కన్నా మించి ఎండలు నమోదు అవుతున్నాయి. మే నెలలో ఎండలు సాధారణంగా భావించిన జనాలకు జూన్, జూలై నెలల్లో కూడా ఎండలు ఎండాకాలంకు మించి నమోదు అవుతుండటంతో రైతుల పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారింది. శ్రీకాళహస్తి మండలంలోని అత్యధిక గ్రామాలు స్వర్ణముఖి తీరంలో ఉంది. ఇక తొట్టంబేడు మండలంలో అత్యధిక భాగాలు తెలుగుగంగ కాలువ పరివాహాక ప్రాంతంలో ఉంది.

### శ్రీకాళహస్తి మండంలో పరిస్థితి అగమ్యగోచరం:

ఈ ఏడాది ముందస్తు ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలు అన్నదాతలకు అప్పులు మిగుల్చుతుంది. ముందస్తు ఖరీఫ్ సీజన్‌లో పంటలను రైతులు అదునుకుముందే వేసారు. త్వరగా పంట చేతికొచ్చే విధంగా ప్రణాళికలు రచించుకున్నారు. అయితే తానొకటి తలిస్తే దేవుడు మరొకటి అన్నట్లు మారింది. పంటలు వెన్నుదశ దాటింది.ఈ సమయంలో రైతులకు నీటి షాక్ తగలింది. శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు పరిసరాలు, రామాపురం పరిసర గ్రామాల్లో పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రామాపురం, వేడాం పరిసరాలు స్వర్ణముఖి పరిసరాలు. ఇక్కడ ఎప్పుడూ భూగర్భ జలాలు అడుగింటవు. కానీ ఈ సారి ఇప్పటికే 150 అడుగులు వేసిన బోర్లలో కూడా నీరులభ్యం కావటం లలేదని రైతులు వాపోతున్నారు. 200 అడుగుల లోతు బోర్లు వేసిన చోట అరకొర నీటి లభ్యత ఉంది. దాంతో రైతులు పంటలను ఎలా దక్కించుకోవాలో తెలియక సతమతమౌతున్నారు. ఇక ముచ్చివోలు పరిసరాల్లో రైతుల పరిస్థితి గమనిస్తే 'పశువుల నీరు' కూడా చెరువులో వాడేసారు. దాంతో చెరువు బీటలు వారింది. ఉన్న కొద్దిపాటి నీరు కూడా మోటార్లు పెట్టి పంటలను కాపాడటానికి వాడుకున్నారు.దాంతో భూగర్భ జలాలు sకూడా అడుగింటుతున్నాయి. ఇక స్వర్ణముఖి తీరాన గల గ్రామాల్లో కూడా భూగర్భజలాలు అడుగింటటానికి కారణం నదిలో సుమారు 20 నుంచి 25 అడుగుల వరకు ఇసుకను తోడేసారు. బోర్లలో కూడా నీటి మట్టం గణనీయంగా తగ్గటంతో వేసిన పంట చేతికొచ్చే పంటను ఎలా దక్కించుకోవాలో దిక్కుతోచక తల్లడిల్లుతున్నారు.

### బీమా చేసుకోవటమే శరణ్యం: వ్యవసాయాధికారి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలో పంటల దీన స్థితికి సంబంధించి వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డిని వివరణ కోరగా ఆయన ఇలా తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో రైతులు 'పంట బీమా' చేసుకోవటం ఒక్కటే శరణ్యమన్నారు. ఎకరాకు రూ.164లు పాలసీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇది కూడా గ్రామం ఒక యూనిట్‌గా లెక్కడతారన్నారు. ప్రభుత్వం ముందు నుంచి ముందస్తు ఖరీఫ్‌లో వరి పంటను వేయవద్దని హెచ్చరిస్తూనే ఉందన్నారు. అయితే రైతులు ప్రభుత్వం మాటనుపెడచెవిన ఎపెట్టి వరి పంటనే పోలో మని వేసారన్నారు. అంచనాలకు మించి పంటలను వేసినట్లు వివరించారు. తమ పరిధిలోని చెరువులు దాదాపుగా ఖాళీ అయ్యాయని బోర్లులో sకూడ నీటి మట్టం తగ్గుతున్నట్లు తన దృష్టికికూడా వచ్చిందన్నారు. .తాము త్వరలో సర్వేలు జరుపుతామని వివరణ ఇచ్చారు.

### పంటల బీమా

# గడువు పెంచండి సార్లూ !!

- వేరుసెనగ..టమోటా పంటల ప్రీమియం చెల్లింపుకు ముగిసిన గడువు !!
- వర్షాలు లేక వేరుసెనగ సాగుచేయలేక రైతుల్లో నిరాశ !!
- అంతలోనే గడువు ముగియడంతో ఆవేదన !!



కుప్పం, జూలై 15 ప్రభాతవార్త
ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పిస్తోంది. అయితే వేరుసెనగ, టమోటా పంట సాగు చేసే రైతులు పంటల భీమాకు ప్రీమియం చెల్లింపులకు సంబంధించి జూలై 15తో గడువు ముగిసింది. దీంతో రైతులు ఏం చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వేరుసెనగ పంట సాగు చేస్తున్న రైతులు ఎకరాకు రూ560లు ప్రీమియం చెల్లిస్తే పంట భీమా కింద ఎకరాకు ప్రభుత్వం భీమా సంస్థల ద్వారా 28వేల భీమా నగదు అందించనుంది. అలాగే ఎకరం టమోటాసాగుకు రూ 1500లు ప్రీమియంను రైతులు చెల్లిస్తే ఎకరాకు 30వేల భీమా సొమ్ము లభిస్తుంది. అలాగే వరి పంటకు రైతులు ఎకరాకు రూ 840ప్రీమియం చెల్లిస్తే 42వేల భీమా లభిస్తుంది. ఇందుకు ఆగస్టు 15వరకు రైతులు ప్రీమియం చెల్లించవచ్చు. అలాగే రాగి పంటకు ఎకరాకు రూ 170ల ప్రీమియం కడితే భీమాకింద 17వేలు వస్తాయి. ఇందుకు గడువు జూలై 31వతేది వరకు ఉంది. కంది పంటకు రూ 400 ప్రీమియం కడితే 20వేల భీమా వస్తుంది. ఇందుకు జూలై 31వతేది గడువు ఉందని పేర్కొన్నారు. అయితే వేరుసెనగ, టమోటా పంటలకు సంబంధించి భీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసింది. దీ ంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్ ఆరంభమైనా వర్షాలు లేకపోవడంతో ప్రభుత్వం అందించిన రాయితీ విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు పంటసాగుకై వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే తరుణంలో పంట భీమా గడువు సైతం ముగియడంతో రైతులు ఏం చేయాలో తెలియక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంగా ప్రజాప్రతినిధులకు సైతం పంటలభీమా విషయం ఒకటిరెండు రోజుల కిందటే తెలిసిందని సమాచారం. ఈ అంశంగా ఉన్నతాధికారులు ప్రభుత్వంతో చర్చించి వేరుసెనగ, టమోటా సాగు చేసే రైతులకు పంటభీమా చెల్లింపులకు మరికొంత గడువు పెంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ప్రజలకు ఆరోగ్యంపై

# అవగాహన పెంచడమే లక్ష్యం

## - కలెక్టర్ సుమిత్‌కుమార్



కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం(ఎన్‌పి-ఎన్‌సిడి) అమలు సమీక్షా సమావేశం

చిత్తూరు, జులై 15 ప్రభాతవార్త:
ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం(ఎన్‌పి-ఎన్‌సిడి) అమలుపై 4వ జిల్లా టెక్నికల్ సపోర్ట్ యూనిట్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ అసంక్రమణ వ్యాధులకు ఎలాంటి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను మరింత బలోపేతం చేయాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌పి-ఎన్‌సిడి కార్యక్రమంను కుటుంబ వైద్యుల కార్యక్రమంతో సమన్వయం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఐసిఎంఆర్ ఎస్‌టిఐఆర్-ఎన్‌సిడి బృందంతో సమన్వయంతో పనిచేసి కార్యక్రమాల అమలు మరింత వేగం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పి.కొత్తకోట, బంగారుపాళ్యం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో స్పైరోమెట్రీ సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు బంగారుపాళ్యం సిహెచ్‌సిలో అందుబాటులో వున్న హెచ్‌బిఎ1సి పరీక్షా సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని జిల్లాలో మధుమేహ నియంత్రణ కార్యక్రమంను మరింత పటిష్టంగా అమలు చేయాలన్నారు. అలాగే జిల్లాలో ఫెసిలిటీ డెవలప్‌మెంట్ ప్లాన్(ఎఫ్‌డిపి) షెడ్యూళ్ళను సక్రమంగా అమలు చేయాలని, ఎన్‌పి-ఎన్‌సిడి కార్యక్రమంకు సంబంధించిన డేటాను సకాలంలో నాణ్యతతో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ప్రయోగశాలలను సిఎంసి ఇక్యూఎఎస్ హబ్‌లో ఐసిఎంఆర్ ఎస్‌టిఐఎం-ఎన్‌సిడి బృందం సహకారంతో నమోదు చేసి ప్రయోగశాల సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. అలాగే ప్రయోగశాల సేవల నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సైరిక్స్ బృందం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే బయోకెమిస్ట్రీ అనలైజర్ల కాలిబ్రేషన్‌ను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా నిర్వహించాలని, కాలిబ్రేషన్‌లో నిర్లక్ష్యం లేదా విధుల నిర్వహణలో లోపాలు వుంటే సంబంధిత బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఐసిఎంఆర్ ఎస్‌టిఐఆర్-ఎన్‌సిడి పరిశోధనా బృంద సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పట్టుబడిన ఒంటరి ఏనుగు



*పలమనేరు, జూలై 15, ప్రభాతవార్త:*
*పలమనేరు మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో ఒంటరి ఏనుగు హల్‌చల్ చేసింది. దీంతో అటవీ అధికారులు స్పందించి కుంకీఏనుగుతో గాలింపు చర్యలు చేపట్టి ఒంటరి ఏనుగును పట్టుకున్నారు. గత మూడు నెలలుగా ఒంటరి ఏనుగు జగమర్లకు మూడు కిలో మీటర్ల దూరంలోని నేషనల్ హైవే పక్కనే తిరుగుతూ పాదచారులను, వాహన దారులను భయభ్రాంతులకు గురిచేస్తోంది. పెంగరగుంట అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఏనుగుల శాంచురీ నుండి శిక్షణ పొందిన కుంకీ ఏనుగును తీసుకు వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా కుంకీ ఏనుగు అరుపులు విన్న ఒంటరి ఏనుగు చివరకు జగమర్ల అటవీ ప్రాంతంలో పట్టుబడింది. ఈ ఏనుగును టెంపో వాహనంలో పెంగరగుంట వద్ద ఏనుగుల శాంచురీకి తరలించారు.*

# ఇసుక, కంకర, గ్రావెల్ అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు

**అనుమతి పొందిన ప్రతి వాహనానికి విండ్‌స్క్రీన్‌పై పర్మిట్ తప్పనిసరి..**
**.అక్రమాలకు పాల్పడితే రీచ్‌ల అనుమతులు రద్దు చేస్తాం. : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్..**
**.రెవెన్యూ, మైనింగ్ శాఖలతో సమన్వయంతో సంయుక్త దాడులు: జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు..**

తిరుపతి కలెక్టరేట్, జూలై 15 ప్రభాతవార్త :.
. జిల్లాలో ఇసుక, కంకర (గ్రావెల్) అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే చర్యలను ఏమాత్రం ఉపేక్షి ంచబోమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో ఇసుక, కంకర తవ్వకాల నియంత్రణ, అనుమతులు, రవాణా, పర్యవేక్షణ, అమలు చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక, కంకర తవ్వకాలు, అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే తవ్వకాలు, రవాణా జరిగేలా క్షేత్రస్థాయిలో పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనుమతులు పొందిన ఇసుక రీచ్‌లు, క్వారీల నుంచి ఖనిజాలను తరలించే ప్రతి వాహనానికి సంబంధిత అనుమతి పత్రాన్ని (పర్మిట్) విండ్ స్క్రీన్‌పై తప్పనిసరిగా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల నమోదు సంఖ్యలతో కూడిన పూర్తి జాబితాను రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు అందజేయాలని సూచించారు. ప్రతి వాహనం ఆన్‌లైన్ బిల్లు, అనుమతి పత్రాలతోనే రవాణా చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా శాఖలు పరస్పర సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేని వాహనాలు, అక్రమ తవ్వకాలపై తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పునరావృతం కాకుండా సమర్థవంతమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా



ఏర్పాటు చేసి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్త టాస్క్‌ఫోర్స్‌గా పనిచేసి అందిన ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. చెక్‌పోస్టులు, కీలక రహదారుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వ హించి అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంతో పాటు ఇతర జలవనరుల వద్ద అనుమతించిన హద్దులను దాటి ఇసుక తవ్వకాలు జరగకుండా నీటిపారుదల, రెవెన్యూ శాఖలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన రీచ్‌లు, వాహనాలపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన రీచ్‌కు చెందిన వాహనం అక్రమ రవాణాలో పట్టుబడితే సంబంధిత రీచ్ అనుమతిని రద్దు చేయడంతో పాటు అవసరమైతే తాత్కాలికంగా సస్పెండ్ చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్థా నిక ప్రజల గృహ నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు జరిగే చిన్నస్థాయి ఇసుక రవాణాకు ఇబ్బందులు కలిగించ వద్దని, పెద్ద ఎత్తున అక్రమ నిల్వలు, డంపింగ్ చేసి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలించే వారిపై

# జూలైలోనూ భగభగలే...

## మండిపోతున్న ఎండలు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పూతలపట్టు, జూలై 15, ప్రభాతవార్త
ఈ ఏడాది జూలై నెలలో ఎప్పుడూ లేని విధంగా ఎండలు భగభగ మండుతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు నిప్పులు చెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న సమయాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడంతో చిన్నారులు, వృద్ధులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేడి గాలులు కారణంగా బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. తాగునీటి అవసరం పెరగడంతో పాటు విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. రైతులు, రోజువారీ కూలీలు మండే ఎండలో పనులు చేయాల్సి రావడంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అవసరమైతే తప్ప మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, నీడలో ఉండడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని పి కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు.

# కాలినడక మార్గాల్లో వన్యప్రాణుల సంచారం!

## - అలర్ట్ అయిన టిటిడి



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:
దట్టమైన శేషాచలం కొండల మధ్యలో తిరుమలకు ఉన్న కాలినడక మార్గాలతోబాటు మొదటిఘాట్‌రోడ్డుపై చిరుతపులులు, పలుచోట్ల చిరుతపులులు రోడ్డుదాటుతూ కనిపిస్తుండటం ,పొదల్లో నక్కి ఉండటం జరుగుతుంది. అత్యధికంగా ఘాట్‌రోడ్లపై ,నడకమార్గాల్లో భక్తుల సంచారం ఉంది. కొన్ని సమయాల్లో చిరుతపులులు తరచూ వాహనదారులకు కంటపడుతున్నాయి. కాలినడక భక్తుల్లో భయపెడుతున్నాయి. సమాచారం అందుకుని టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు శబ్దాలు చేస్తూ వాటిని అడవిలోకి మళ్ళించేస్తారు. రానున్న రోజుల్లో వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే సమయం కావడంతో ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో వన్యప్రాణులు, చిరుతపులులు, ఎలుగుబంట్లు, అడవిలో ఒకచోటనుండి మరోచోటుకు సంచరిస్తూ కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లపై కనిపించడం సాధారణమైంది. ఇప్పుడు ఏకంగా ద్విచక్రవాహనదారులను రాత్రి 10గంటల వరకే అనుమతిస్తున్నారు. కాలినడక మార్గాల్లో భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. అలిపిరి నడకమార్గంలో అలిపిరి గాలిగోపురం వద్ద నుండి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూన్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు కదలికలను గమనించేలా మరిన్ని సిసి ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శేషాచలంలో 200కుపైగా చిరుతపులులు ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న రెండు నెలలు కీలకం కావడంతో మొదటిఘాట్‌లో ,కాలినడక మార్గాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని భక్తులను హెచ్చరిస్తున్నారు.

## అడవుల్లో జంతువులను... వేట ఆడే వారిపై కఠిన చర్యలు

**- అటవీ శాఖ రేంజర్ బుజ్జి బాబు**



బాలాయపల్లి, జూలై 15 ప్రభాతవార్త: అడవుల్లో జంతువులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ రేంజర్ బుజ్జి బాబు తెలిపారు. మండలంలోని జయంపు అటవీ శాఖ సిబ్బంది తనిఖీలు చేశారు. మాంసం, చర్మం కోసం అడవుల్లోని జంతువులు చంపే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. జంతువులను అందరూ కలిసి సంరక్షించాలని సూచించారు. తాగునీటి కోసం అడవుల నుండి జంతువులు గ్రామాల్లోకి వస్తుంటాయని వాటిని చంపరాదని తెలిపారు. ముందుగా సర్వే నంబర్లు 144, 145 ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏనుగువాడ, పాళెంపాడు గ్రామాలకు చెందిన గిరిజన కుటుంబాలు అటవీ హక్కుల గుర్తింపు పట్టం కింద భూముల పట్టాల మంజూరు కోసం పెట్టుకున్న దరఖాస్తుల మేరకు, ఆయా భూములను అధికారులు పరిశీలించారు. కొంతమంది వ్యక్తులు రిజర్వ్ ఫారెస్ట్ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నట్లు గుర్తించారు. అలాగే, తెలుగుగంగ కాలువ నుండి అటవీ ప్రాంతంలోకి చట్టవిరుద్ధంగా వేసిన పైపులైన్లను అధికారులు పరిశీలించారు. దీనిపై గ్రామస్తులను విచారించగా తాము జీవనోపాధి కోసం ఎప్పటి నుంచో ఇలా చేస్తున్నామని వారు అధికారులకు తెలిపారు. అయితే, రిజర్వ్ ఫారెస్ట్ భూములను ఆక్రమించడం, పైపులైన్లు వేయడం చట్టరీత్యా నేరమని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారికి వెంటనే నోటీసులు జారీ చేస్తామని, వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జయంపు రిజర్వ్ ఫారెస్ట్ పరిసర గ్రామాల ప్రజలను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణపై కీలక సూచనలు చేశారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను ఎవరైనా వేటాడినా, వాటి కోసం ఉచ్చులు వేసినా, లేదా కరెంటు తీగలు అమర్చి చంపాలని చూసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## కార్యకర్తల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**- మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు**



బాలాయపల్లి, జూలై 15 ప్రభాతవార్త: టిడిపి పార్టీ కార్యకర్తల నాయకుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. ప్రతి నెల మొదటి బుధవారం జరిగే యూనిట్ సమావేశాల్లో ఆమోదించిన తీర్మానాలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండల స్థాయిలో వచ్చిన సమస్యలు, తీర్మానాలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు అధికారుల స్పందనపై ప్రస్తావించిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. కార్యకర్తల సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్యకర్తల గౌరవానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీడీ యాక్ట్ వ్యక్తిని...కడప జైలుకు తరలింపు

సూళ్లూరుపేట, జూలై 15 ప్రభాతవార్త: సూళ్లూరుపేటకు చెందిన రౌడీ షీటర్ కంకి వంశీ (25) పై ఆంధ్రప్రదేశ్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు అమలు చేశారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ప్రతిపాదన మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంశీ పై సూళ్లూరుపేట, శ్రీహరికోట, తడ, నాయుడుపేట తదితర ప్రాంతాలలో పలు చోరీ కేసులు, మహిళలపై వేధింపు కేసులు, ప్రభుత్వ ఉద్యోగులకు విధులకు ఆటంకం కలిగించడం అనే అంశంపై కేసులు మొత్తం 28 కేసులు ఉన్నాయి. వంశీని పలుమార్లు అరెస్టు చేసిన నేర ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పీడీ యాక్ట్‌ను అమలు చేస్తూ కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఇంటింటికి తిరిగి సర్వే బిఎల్ఓల సర్వే

**- నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి భరత్ నాయక్**



వెంకటగిరి, జూలై 15 ప్రభాతవార్త: బిఎల్ఓలో 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి సర్ పై రీ వెరిఫికేషన్ చేస్తారని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి భరత్ నాయక్ తెలిపారు. సర్ కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు ఈ పది రోజులు కీలకమైన సమయం అని తెలిపారు. 31వ తేదీ డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందని తెలిపారు. ఫైనల్ పబ్లికేషన్ అక్టోబర్ నెల మూడో తేదీ జరుగుతుందని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముద్రగడకి సంతాపం తెలిపిన నాయకులు



వెంకటగిరి, జూలై 15 ప్రభాతవార్త : మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం చిత్రపటం వద్ద శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెల్లగ ట్రస్టు వారు నివాళులర్పించారు. ముద్రగడ పద్మనాభం చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ముద్రగడ అభిమానులు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణదేవరాయల ట్రస్ట్ చైర్మన్ తోట కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, యాతులూరు రామకృష్ణ, చిన్న గురవయ్య, శివ రాజు, తులసిదాసు, తిరుపాలు, రవీంద్ర, ప్రసాద్, ధనుంజయ, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి**



వెంకటగిరి, జూలై 15 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో అన్ని రకాల ప్రజా సమస్యల పరిష్కార విషయమై సిపిఐ ఆగస్టు 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న పాదయాత్రలలో ప్రజలంతా భాగస్వాములై జైప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి పిలుపునిచ్చారు. వెంకటగిరి కాలేజీ మిట్ట నందు నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని ప్రజలకు చెప్పిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ నిరుద్యోగ సమస్యను పెంచుతున్నారని మోడీ కార్పొరేటర్ కనుసన్నల్లో పాలనను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మోడీ ఏమి చేస్తే కూటమి ప్రభుత్వం పేరు చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు మోడీ కనుకూలమైన నిర్ణయాలు చేస్తున్నారే తప్ప ఈ రాష్ట్రంలో ఎన్నికల హామీలను కూడా నెరవేర్చకుండా నీరుగారుస్తున్నారని విమర్శించారు. అనేక ప్రజా సమస్యల పరిష్కార విషయమై దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆగస్టు ఆరవ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే ప్రజా సమస్యల పరిష్కార పాదయాత్రకై ప్రజలంతా తమ సమస్యలను కమ్యూనిస్టు పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా సెప్టెంబర్ ఒకటో తారీఖున ఢిల్లీ లీలా మైదానంలో లక్షలాది మందితో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందుకు మన జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఢిల్లీకి వెళ్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య,నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య, కల్లూరు జాన్, జగదీష్ ప్రసాద్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పోరాట యోధులు ముద్రగడ : ఎంపీ

వెంకటగిరి, జూలై 15 ప్రభాతవార్త: కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి పట్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ముద్రగడ పద్మనాభం కేవలం కాపు సామాజిక వర్గం నాయకుడిగానే కాకుండా, అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్రానికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ : ఎమ్మెల్యే విజయశ్రీ



నాయుడుపేట, జూలై 15 ప్రభాతవార్త: నాయుడుపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించే కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిధిలోని 216 అంగన్‌వాడీ కేంద్రాలకు 216 ఇండక్షన్ స్టౌలను, అలాగే టాటా ట్రస్ట్స్ సహకారంతో 277 మంది లబ్ధిదారులకు బాలామృతం ప్లస్ కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వసంత బాయి, నోడల్ ఆఫీసర్ వసంతి ఐసీడీఎస్ అధికారులు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ప్రాముఖ్యతపై విద్యార్థులకు శిక్షణ



తడ, జూలై 15 ప్రభాతవార్త:ఏపీ మోడల్ స్కూల్ అక్కంపేట విద్యార్థులకు బుధవారం భూసార పరీక్ష కేంద్రం తిరుపతి జిల్లా వనరుల కేంద్రం అధికారులు తడ మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా భూసార పరీక్ష ప్రాముఖ్యతపై విద్యార్థులకు శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి కళ్యాణ్ భూసార పరీక్ష నిర్వహించడానికి మట్టి సేకరణ విధానాన్ని భూసార పరీక్ష కావలసిన మట్టిని సేకరించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వ్యవసాయ అధికారి వేణుగోపాల్, భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత భూమి యొక్క సారమును నిలుపుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. తడ మండల వ్యవసాయ అధికారి కిరణ్ భూసార పరీక్ష ఎందుకు నిర్వహించాలి అది ఏ విధంగా సాగు ఖర్చును తగ్గించడం మరియు వాతావరణం పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8 9 తరగతులకు చెందిన విద్యార్థులు కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఓటింగ్ విద్యార్థి కేబినెట్ ఎన్నికలు




నాయుడుపేట, జూలై 15 ప్రభాతవార్త: పట్టణంలోని నారాయణ ఈ.ఎం. స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థి కేబినెట్ ఎన్నికలు పూర్తిగా డిజిటల్ ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికలను పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఏజీఎం నూర్ రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత, బాధ్యతాయుత నాయకత్వం, సేవాభావం మరియు డిజిటల్ సాంకేతికత వినియోగంపై విద్యార్థులకు వివరించారు. కోఆర్డినేటర్ జన్నత్ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించగా, ప్రిన్సిపాల్ పి.మల్లికార్జున్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను సమన్వయం చేశారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గురవయ్య, రాజమణిలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి, డిజిటల్ ఓటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ఒక ఆదర్శప్రాయమైన కార్యక్రమంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

## తిరుపతి జిల్లాలో...విద్యాసంస్థల వద్ద భద్రత మరింత కఠినం

**-పోలీస్‌శాఖకు ద్విచక్రవాహనాలు వితరణ**






తిరుపతి,జులై 15ప్రభాతవార్త: సమాజంలో యువతులు, మహిళల భద్రతకు వీలుగా పోలీస్‌శాఖ మరింత కఠినంగా వ్యవహరించేందుకు వీలుగా అవసరమైన ద్విచక్ర వాహనాలను వితరణ చేశారు. పర్యా వరణ హిత రవాణాను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా, హీరో మోటోకార్ప్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో 66 విఐడిఎ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను తిరుపతి జిల్లా పోలీసు శాఖకు అందజేశారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు ద్విచక్రవాహనాలను కేటాయించారు. శక్తి టీమ్ ద్వారా మహిళల భద్రత, అత్యవసర స్పందన, అవగాహన కార్యక్రమాలకు వీటిని వినియోగిస్తారు. మహిళా పోలీసు సిబ్బందికి వాహనాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయంగా మారింది. ఈ కార్యక్రమం ప్రారంభంలో విద్యుత్ ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతీకాత్మకంగా మహిళా పోలీసు సిబ్బందికి హెల్మెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, వైట్ టీషర్ట్లను అందజేశారు. ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ ప్రతినిధులను తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఘనంగా సత్కరించగా, హీరో మోటోకార్ప్ సంస్థ కూడా జిల్లా పోలీసు అధికారులను సన్మానించింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రతకు సంబంధించిన సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో బాటుమహిళా పోలీసు సిబ్బంది పాఠశాలలు, కళాశాలల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, శక్తి యాప్, డయల్112 సేవలు, మహిళల చట్టపరమైన హక్కులు, బాలికల రక్షణ తదితర అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలకు సకాలంలో చేరుకుని తక్షణ సహాయం అందించడం, అత్యవసర ఫిర్యాదులపై వేగంగా స్పందించడం, కమ్యూనిటీ పోలీసిం గ్‌ను మరింత బలోపేతం చేయడం, మహిళా భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ఇంధన వ్యయం, నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసులు ,రవి మనోహరచారి ,ఎం. శ్రీలత ,డిఎస్పీ గీతా కుమారి, జిల్లా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హీరో మోటోకార్ప్ తరఫున ప్రభు ఎస్.,మనోహర చక్రవర్తి ,లెఫ్టినెంట్ కమాండర్ కె. కిరణ్ ,హీరో మోటార్స్ షో రూమ్ ప్రతినిధి జి.పృధ్వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నిలయంలో...ఉచిత ఆరోగ్య శిబిరం






ఏర్పేడు,జూలై 15 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలో వెలసిన లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్టు సారథ్యంలో ఆదర్శ నిలయం వృద్ధాశ్రమంలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సేవే పరమావధిగా నిర్వహిస్తున్న ఈ వృద్ధాశ్రమంలో నిత్యం నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు. నిరాదరణకు గురై వృద్ధాశ్రమంలో చేరిన వారిని నిర్వాహకులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి ఆరోగ్యం కల్పించుటకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తిరుపతికి చెందిన అస్టర్ నారాయాణాద్రి ఆసుపత్రి నుంచి వైద్య బృందం సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదర్శనిలయం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. డాక్టర్లు అర్జున్‌రెడ్డి, పవన్‌రెడ్డి వారి సహచరులు ఆశ్రమంలో వృద్ధులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. వైద్య సలహాలు అందించారు. అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రి నుంచి డాక్టర్ జాహ్నవి వారి సహచరులు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించి తగిన సలహాలు ఇచ్చారు. కాగా వాసన్ ఐ కేర్ ఆసుపత్రి నుంచి సీనియర్ ఆప్టోమేట్రిస్టు డాక్టర్ టి.అంబిక సారథ్యంలో కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఇలాంటి శిబిరాలు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. సేవా భావంతో తిరుపతికి చెందిన ఆస్టర్‌ననారాయణాద్రి, అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్,వాసన్‌ఐ కేర్ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులు సేవా భావంతో మారుమూల గ్రామంలో ఉన్న ఆశ్రమానికి వచ్చి సేవలందించటం వారి సేవా దృక్పథానికి నిదర్శనం అన్నారు.

## ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత పెరిగేలా పనిచేయాలి

**- కడ పి.డి. వికాస్ మర్మత్**



కుప్పం, జూలై 15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత పెరిగేలా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచేయాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు.బుధవారం కడ సమావేశ మందిరంలో పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్(పిపిపి)పై మెప్మా, డిఆర్‌డిఎ శాఖలు, సంఘమిత్రల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంకు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎ ం పిఎ శ్రీకాంత్, మెప్మా పిడి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా కడ పి.డి. మాట్లాడుతూ సంఘమిత్రల సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో సంఘమిత్రలు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంపెంచడం, ప్రజలకు అందిస్తున్న సేవల్లో నాణ్యత మెరుగుపరచడంపై తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. సెర్ప్, మెప్మా అధికారులు పనితీరు మెరుగ్గా లేని సంఘమిత్రలకు ప్రత్యేక శిక్షణ, గ్రామసంఘాల మధ్య అనుభవాలు పంచుకునే దిశగా అవకాశం కల్పించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలను మరింత సమర్థవంతంగా అందిస్తే ప్రజల్లో సానుకూల దృక్పథ ం పెరుగుతుందన్నారు.

## సత్వరం అర్టీఐ పోర్టల్ నమోదు... మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, జులై 15 ప్రభాతవార్త: జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా డిడిఓలు, ప్రజా సమాచార అధికారులు, తొలి అప్పీళ్ళ అధికారుల నమోదు, మ్యాపింగ్ ప్రక్రియలను నిర్ధేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ ఛాంబర్ నుండి బుధవారం డిఆర్‌ఓ మోహన్‌కుమార్ సమాచార హక్కు చట్టం అమలు తీరుపై, భూసమస్య కోర్టు కేసులపై డిడిఓలు, ప్రజా సమాచార అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ డిడిఓల లాగిన్ ప్రక్రియ దాదాపు పూర్తయ్యిందని, మిగిలిన కార్యాలయాలు సైతం వెంటనే లాగిన్ పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో వున్న అన్ని కార్యాలయాల్లో ప్రజా సమాచార అదికారుల సృష్టి, తొలి అప్పీళ్ళ అధికారుల నమోదు, అనంతరం పిఎఓ-ఎఫ్ఐఎ మ్యాపింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రతి శాఖాధిపతి తమ ఆధీనంలోని కార్యాలయాల్లో పిఎఓలు, ఎఫ్ఐఎలు సక్రమంగా నమోదు అయ్యారా! పరస్పరం మ్యాపింగ్ పూర్తయ్యిందా! అనే అంశాలను స్వయంగా పరిశీలించాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే ఎన్ఐసి అధికారుల సహకారంతో వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. అర్టీఐ దరఖాస్తులకు సంబంధించిన నోటీసులు, ఉత్తర్వులు, అప్పీళ్ళ పరిష్కారం తదితర ప్రక్రియలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే నిర్వహించాల్సివుంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ అంశంపై నిరంతర సమీక్ష జరుగుతున్నందున ఎలాంటి పెండింగ్ లేకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం న్యాయ వ్యవహారాలపై సమీక్షించిన డిఆర్‌ఓ వివిధ శాఖల్లో పెండింగ్‌లో వున్న ధిక్కార కేసులు, రిటట్ పిటిషన్లలో కౌంటర్లు దాఖలు చేయడంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రతి శాఖాధిపతి ప్రభుత్వ న్యాయవాదులతో సమన్వయం చేసుకుని పారావైజ్ రిమార్కులు సిద్ధం చేయడం మాత్రమే కాకుండా వాటిని ఆమోదింపజేసి తుది కౌంటర్లను కోర్టులో దాఖలు చేసే వరకు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలన్నారు.

## సోమశిల ముంపు బాధితులకు ప్రభుత్వ సహకారం

**జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్..**



తిరుపతి కలెక్టరేట్, జూలై 15 ప్రభాతవార్త : సోమశిల ముంపు బాధితులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్‌లో కోడూరు నియోజకవర్గంలోని చిట్వేల్ మండలం మల్లెమడుగు గ్రామానికి సంబంధించిన సోమశిల ముంపు బాధితుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లెమడుగు గ్రామం మరియు మాలేమార్పూరం గ్రామాన్ని సందర్శించి నిర్వాసితుల వివరాలు, వారికి అవసరమైన మేరకు అందుబాటులో వున్న ప్రభుత్వ భూమి వంటి వివరాలను రెండు వారాల లోపు సమర్పించాలని తిరుపతి ఆర్డిఓ ను ఆదేశించారు. ముంపు గ్రామానికి చెందిన గ్రామస్తుల సమస్యలను సావదానంగా విని రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, అన్నమయ్య జిల్లా ఫారెస్ట్ అధికారి జగన్నాథ్ సింగ్, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, సోమశిల మల్లెమడుగు నిర్వాసితులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామరాజ్ నాడార్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడు




తిరుపతి,జులై 15ప్రభాతవార్త: కామరాజ్ నాడార్ స్వాతంత్ర పోరాటంలో ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలుకెళ్ళినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తిఅని, మద్రాసు ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు విశేష సేవలు అందించిన కామరాజ్ నాడార్ జయంతి తిరుపతిలో జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర తమిళ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్ కుమార్, చీఫ్ సెక్రటరీ వీర కిరణ్ ,సెక్రటరీ ఈశ్వర్,తిరుపతి జిల్లా అధ్యక్షుడుడిపి ఆనంద్ ,జిల్లా సెక్రెటరీ అరుణ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ విజయ రాజన్ లతో బాటు రాష్ట్ర నాడారు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు మురుగేష్ నాడార్‌లఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రతి పేదవాడికి ఉచిత విద్య, మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రవేశపెట్టి మారుమూల గ్రామాలలో అక్షరాస్యతకు ఎనలేని కృషి చేశారన్నారు. కామరాజ్ నాడార్ సేవలను గుర్తించి భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథ్ రెడ్డి, వరప్రసాద్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారప రవి ప్రసాద్, కిరణ్ వెంకట్ రాయల్,లీ.హరికృష్ణ, డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, కట్ట రామకృష్ణ,దీ.శి.ఆనంద్, కడివేటి నారాయణరావు తదితరులు కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం, వస్త్ర దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రేమ పేరిట యువతిని మోసం చేసిన... యువకుడు అరెస్టు



గుడిపాల, జులై 15 ప్రభాతవార్త: పెళ్ళి చేసుకుంటానని యువతిని మోసం చేసిన యువకుడిపై గుడిపాల పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదు అయ్యింది. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు గ్రామంకు చెందిన రాజ్‌కుమార్ కేంద్ర భద్రతా బలగాల్లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను మండల పరిధిలోని నారగల్లు పంచాయతీ కొత్తకోటలో తనకు వరుసకు మేనత్త కుమార్తె అయిన యువతిని గత ఏడాది కాలంగా ప్రేమిస్తున్నానని మభ్యపెట్టి మాయ మాటలతో ఆమెను శారీరకంగా అనుభవిస్తున్నాడు. ఈ మేరకు ఆ యువతి తనను పెళ్ళి చేసుకోవాలని గత కొన్ని రోజులుగా రాజ్‌కుమార్‌ను కోరుతున్నప్పటికీ ఆమెను అతను తప్పించుకుని తిరుగుతున్నాడు. చివరికి పెళ్ళి చేసుకోవడం కుదరదని ఖరాకండీగా రాజ్‌కుమార్ ఆ యువతికి స్పష్టం చేయడంతో ఆమె తల్లిదండ్రులు గుడిపాల పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి యువతిని మోసం చేసిన రాజ్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# తిరుపతి డివిజన్

## ప్రతి మహిళకు మన డబ్బులు మన లెక్కలు యాప్‌పై అవగాహన అవసరం.





**తిరుపతి కార్పొరేషన్, జూలై 15 ప్రభాతవార్త :**
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా), తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ^మన డబ్బులుమన లెక్కల్లు యాప్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం బుధవారం స్థానిక మెప్మా కార్యాలయంలో నిర్వహించారు. తిరుపతి జిల్లా డి.పి.యం.యు. సిబ్బంది ఐ.టి.శంకర ప్రసాద్, ఐ.బి. రమణ, సి.యం.యం. యస్. కృష్ణవేణి మరియు యస్. సోమ కుమార్ అధ్యక్షతన ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సంఘాల రిసోర్స్ పర్సన్లు, ఎస్‌హెచ్‌జీ నాయకులకు యాప్ వినియోగం, మొబైల్ బుక్ కీపింగ్ విధానం, ఆర్థిక లావాదేవీల నమోదు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. మహిళా ఆకాశం యాప్‌లోని మొబైల్ బుక్ కీపింగ్‌తో సంఘాల ఆర్థిక లావాదేవీలన్నింటినీ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ యాప్ ప్రధానోద్దేశం సంఘ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం, సభ్యుల హాజరు నమోదు, పుస్తకాల నిర్వహణ, నెలవారీ ఆర్థిక లావాదేవీలను డిజిటల్ రూపంలో నమోదు చేయడం, ప్రతి సభ్యురాలికి తమ సంఘం ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన కల్పించడమేనని వివరించారు. వచ్చే మార్చి నాటికి 100 శాతం స్వయం సహాయక సంఘ సభ్యులు తమ ఆర్థిక లెక్కలను యాప్‌లో స్వయంగా చూసుకునే స్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిని వై. ప్రమీల, మరియు దీనివీ మహేష్,కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఎం.రాజ్య లక్ష్మి, ఏం.కావమ్మ, ఎం.సుజాత, ఎం.అమ్మాజి, ఎస్.కె. అజీజున్నిసా, ఎన్. మహేశ్వరి, జి. సురేంద్ర బాబు, పి. సరస్వతి, కె. స్వాతి, వార్డు రిసోర్స్ పర్సన్లు, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## వేరుసెనగ విత్తనాలు పంపిణీ



**యాదమరి, జూలై 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 184 గొల్లపల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం వ్యవసాయశాఖ ఎడి ఉమా, మండల వ్యవసాయ అధికారి దీప ఆధ్వర్యంలో జాతీయ ఆహార నూనెల మిషన్-నూనెగింజలు పథకం కింద చైన్ క్లస్టర్ ద్వారా రైతులకు వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 184 గొల్లపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని గొల్లపల్లి, దళవాయిపల్లి, పెరకూరు, పేరకూరుగొల్లపల్లి హెచ్‌డబ్ల్యు గ్రామాల్లోని రైతులకు వేరుసెగన విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎఓ దీప మాట్లాడుతూ విత్తనాలు పొందిన రైతులు తమ సొంత పొలాల్లోనే వేరుసెనగ సాగు చేయాల్సి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 76 మెట్రిక్ టన్నుల సీజ్ చేసిన బియ్యం వేలం

**చిత్తూరు, జులై 15 ప్రభాతవార్త:** ప్రజా పంపిణీవ్యవస్థకు చెందిన బియ్యం అక్రమ రవాణా జరుగుతూ పట్టుబడి సీజ్ అయిన 76.383 మెట్రిక్ టన్నుల బియ్యంను జులై 25 సాయంత్రం 3 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద భవనంలో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఓ ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు కలెక్టర్(సిఎస్), చిత్తూరు జిల్లా వారి పేరిట రూ.1 లక్ష గిరింపేట ఎస్‌బిఐ బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యేలా డిడి తీసుకోవాలని తెలిపారు. కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారి లైసెన్స్(జిఎస్‌టి) వున్న ట్రేడర్లు మాత్రమే బహిరంగ వేలంలో పాల్గొనడానికి అర్హులన్నారు. చిత్తూరు, నగరి, పలమనేరు, శాంతిపురం మండల స్థాయి గోడౌన్లతో పాటు గుడుపల్లి మండలంలో సీజ్ చేసిన అక్రమ బియ్యం నిల్వలు వున్నాయని, వేలంలో పాల్గొనదలచిన వారు ఈ నెల 24వ తేదీలోపు మండల స్థాయి గోడౌన్లకు వెళ్ళి బియ్యం నిల్వలను పరిశీలించుకోవచ్చునన్నారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



**పుల్లంపేట, జులై 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన స్థానిక ఎస్‌బివిడి సభా హైస్కూల్‌లో బుధవారం నేత్ర వైద్యాధికారి పి ఓబులేసు రైల్వే కోడూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్, డాక్టర్ అశ్విని చంద్ర ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయసులోని దృష్టిలోపాలను గుర్తించినట్లయితే అంతత్వం బారిన పడకుండా నివారించి, వారి అందరూ మన చూపు మన భవిష్యత్తు అనే లక్ష్యంతో ఉచిత కంటి పరీక్షలు దృష్టిలోపాలను గుర్తించి, సలహాలు చికిత్స మార్గదర్శకాలను కళ్ళజోడులను ఇవ్వడం జరుగుతుం దన్నారు, ముఖ్యంగా విద్యార్థులు కంటిచూపు దృష్టిలోపాలు రాకుండా నివారించేందుకు విటమిన్ ఏ కలిగిన ఆకుకూరలో క్యారెట్ గుడ్లు చాపలు తాజా ఆకుకూరలు తీసుకోవాలని వారన్నారు. పి ఎస్ సి పరిధిలోని మహేశ్వరమ్మ, పీహెచ్ఎన్ సూపర్వైజర్లు శివ గౌరీ, మహేష్, హెల్త్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ మృతితో వైసీపీ పార్టీకి తీరనిలోటు

**పుల్లంపేట జులై 15 ప్రభాతవార్త:** కాపు ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి చెందడం వైఎస్ఆర్సిపి పార్టీకి, కాపు సమాజానికి తీరని లోటు అని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీనివాసులు అన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక విద్య తదితర రంగాల్లో కాపు జాతి వెనుకబడి ఉందని తన కాపు జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందుండాలని, నీతి నిజా యితీ నిబద్ధత తో ఆయన సామాజిక వర్గానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, ముద్రగడ పద్మనాభం నమ్మిన నాయకుడు. జగన్మోహన్ రెడ్డి కోసం ఎన్నో రాజకీయ ఒత్తిడిలు అవమానాలు కష్టాలను భరించి జగన్ వెంట ఉన్నారని, చివరకు ఆయన పేరును కూడా మార్చుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు, ముద్రగడకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని మడగలం శ్రీనివాసులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**చిట్వేలి, జూలై 15 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా, నిలువ చేయ డం చట్టరీత్యా నేరమని అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక సరఫరా చేసే వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో పోలీసు, రెవెన్యూ మరియు మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు, వాహనాల తనిఖీలు మరియు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ తనిఖీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన ట్రాక్టర్లు,లారీలు,టిప్పర్లు మరియు ఇతర వాహనాలను వెంటనే స్వాధీనం చేసుకోవడంతో పాటు, సంబంధిత వాహన యజమానులు, డ్రైవర్లు మరియు నిర్వాహకులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వాహన యజమానులు, డ్రైవర్లు మరియు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ఇసుక రవాణాకు సహకరించరాదని, ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వడం, రవాణా చేయడం లేదా నిల్వ చేయడం గమనించినట్లయితే వెంటనే సమీప పోలీసు స్టేషన్ లేదా సంబంధిత రెవెన్యూ,మైనింగ్ అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎస్సై వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వాహన యజమానులు, వాహన చోదకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



**పుల్లంపేట, జులై 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం రైల్వే కోడూరు శాసనసభ్యుడు అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు వ తులూరు పంచాయతీ మల్లెం వారి పల్లె గ్రామానికి చెందిన జబ్బిరెడ్డి రామసుబ్బారెడ్డికి 617,980 వి.ఒడ్డిపల్లికి చెందిన ఒంకిర యోగేంద్రకు 61,714 అనాసముద్రం దాసరి పల్లికి చెందిన రాగిపాటి నరసింహులకు 50,524 బావికాడ పల్లకి చెందిన ఓలేటి గోవిందయ్యకు 46,084 తిప్పాయపల్లికి చెందిన సల్వా లక్ష్మీదేవికి 35,000 దేవ సముద్రం గాడి వెంకటసుబ్బారెడ్డికి 61,714 రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయని ద్వారా చెక్కులను తెలుగుదేశం మహిళ నాయకురాలు ముక్కా వరలక్ష్మి ద్వారా ఈ చెక్కులను పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ బాధ్యుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, ఆరే సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ముద్దాసుభాష్‌రెడ్డి కావేటి వెంకటసుబ్బయ్య యాదవ్, భీము శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్‌పై రామిరెడ్డి ధ్వజా రెడ్డి ప్రత్యేక దృష్టి



**రైల్వేకోడూరు రూరల్, జులై 15 ప్రభాతవార్త** మండలంలోని 21 గ్రామీణ పంచాయతీలలో ఎస్ఐఆర్ ఓటర్ల నమోదు ప్రక్రియపై రైల్వేకోడూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వాజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి తో పాటు మండలానికి చెందిన పలువురు వైసిపి క్యాడర్ ముమ్మరంగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎస్ఐఆర్ కార్యక్రమం ఈనెల 24 వరకు పెంచడం పట్ల గ్రామీణ ప్రాంతాలలో పెండింగ్లో ఉన్న ఓటర్లు మార్పుల చేర్పులపై వారు ప్రత్యేకంగా దృష్టి సాధించి మిగిలి ఉన్న ఓటర్ల నమోదుపై వేగవంతంగా నమోదు చేసుకునే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. రాష్ట్ర వైసీపీ క్యాడర్ అధిష్టానం నుండి స్పష్టమైన ఆదేశం రావడంతో అన్ని పంచాయతీలలో రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివ సాయిలు ప్రత్యేకంగా చొరవచూపి ఓటర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒక ఓటును కూడా పోగొట్టుకోకుండా తప్పనిసరిగా ఓటు నమోదును చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో బహిరంగంగా చర్చించారు. మండలంలో ఇప్పటికే దాదాపు అన్ని పంచాయతీలలో వైసీపీకి చెందిన ఓటర్లను వేగవంతంగా నమోదు చేసుకునే కార్యక్రమానికి అందరిని చర్చించి నమోదు కార్యక్రమంలో వీరు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన సర్పంచులు దార్ల చంద్రశేఖర్, కొరెడ్డి సిద్దయ్య,గోపి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల చెంగల్ రెడ్డి, నాయిని హరికృష్ణ రెడ్డి తోపాటు కృష్ణారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు ఎస్ కే షఫీ, కంభం శ్రీనివాసులు రెడ్డి, గిరి తోపాటు వైసీపీకి చెందిన క్యాడర్ పాల్గొన్నవారు.

## టిప్పర్ బ్యాటరీల చోరీ కేసు చేధన

- ముగ్గురు నిందితులు అరెస్ట్, రెండు బ్యాటరీలు స్వాధీనం



**రైల్వేకోడూరు అర్బన్ జులై 15 ప్రభాత వార్త.**
రైల్వే కోడూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టిప్పర్ బ్యాటరీల చోరీ కేసును పోలీసులు ఛేదిం చారు. బుధవారం ఉదయం శ్రీ చౌడేశ్వరి ధాబా సమీపంలో నిందితులు మెంద్రగుట్టి దుర్గాప్రసాద్ (22), మెంద్రగుట్టి శివకృష్ణ (19), రాగల శివకుమార్ (33)లను అరెస్ట్ చేశారు. వారి నుండి రూ.20,000 విలువైన రెండు టిప్పర్ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మిగిలిన చోరీ సొత్తు స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రభుత్వ స్థలాలలో రెవెన్యూ హెచ్చరిక బోర్డులు

నాటిన రెవెన్యూ అధికారులు...



**ఓబులవారిపల్లి, జూలై 15 ప్రభాతవార్త** ఓబులవారిపల్లి మండలం మొక్కవారిపల్లి, గోవిందం పల్లి. కొర్లకుంట రెవెన్యూ గ్రామ ప్రభుత్వ స్థలాలు ఇటీవల సీఎం మహాసభకు సంబంధించి విబిజి రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవానికి సంబంధించి సభా ప్రాంగణానికి అలాగే వాహనాల పార్కింగ్‌కు ఈ స్థలాలను వాడుకోవడం జరిగిందని, తిరిగి వాటిని ఎవరు ఆక్రమించకుండా ప్రభుత్వ స్థలాలుగా గుర్తించేందుకు తాసిల్దార్ సిద్దేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని ఆర్ఐ మల్లికార్జున తెలిపారు. ఈ స్థలాలను ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఆక్రమించిన చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వీఆర్వోలు మనోహర్ సర్వేయర్లు వీఆర్ఏలు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులు అందజేత



**ఓబులవారిపల్లి, జూలై 15 ప్రభాతవార్త** మండలంలోని చిన్నవరంపాడు, ముక్కువారిపల్లి, బోటుమీద పల్లి, పెద్దవరంపాడు, గొబ్బూరువారిపల్లి పంచాయతీలోని పదిమందికి సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, కూడా చైర్మన్, టిడిపి ఇన్చార్జి ఒక్క రూపానంద రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి లబ్ధిదారులకు ఒక గొప్ప నిధి అని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు ఎంతో ఆనందంగా ఉన్నదని అన్నారు. అలాగే లబ్ధిదారులు ఇంటి వద్దకే వచ్చి చెక్కులను పంపిణీ చేయడం వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం అలాగే ప్రభుత్వ పనితీరు ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అమ్ముతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకుని ఏవైనా ఇబ్బందులు ఉంటే వారికి సమస్యను పరిష్కరించి అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వాసుదేవరెడ్డి కోటి నాయుడు రవిచంద్ర రెడ్డి శ్రీనివాసుల రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో మెగా జాబ్‌మేళా పోస్టర్ల ఆవిష్కరణ



**నాగలాపురం, జూలై 15 ప్రభాతవార్త:** శ్రీసిటీలో 17వ తేదీ నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా పోస్టర్లను సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం బుధవారం నాగలాపురం ఎంపిడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీసిటీలోని సీఐఐ ఎంసీసీ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని పేర్కొన్నారు. నిరుదోనయగ యువత తమ విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాలు, బయోడేటాతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు యాచేంద్రనాయుడు, ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, మాజీ ఎంపీపీ మురళి, భాస్కర్‌శెట్టి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, ప్రసాద్‌రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ

**పులిచెర్ల, జూలై 15, ప్రభాతవార్త** చిత్తూరు ఎస్పి ఆదేశాల మేరకు, చిత్తూరు డీఎస్పీ ఉత్తర్వులు మేరకు కల్లూరు సిఐ జయరామయ్య పర్యవేక్షణలో బుధ వారం కల్లూరు పోలీస్ స్టేషన్ నందు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 2 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 4 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసి వారికి కౌన్సెలింగ్ చేసి వారిని పాకాల కోర్టుకి పంపించి వారికి డ్రంక్ అండ్ డ్రైవ్‌కు 20,000 రూపాయలు, ఓపెన్ డ్రింకింగ్‌కు 4,000 రూపా యలు జరిమానా విధించిన్నట్లు కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం వితరణ ప్రశంసనీయం



**విజయపురం, జూలై 15 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం వితరణ ప్రశంసనీయమని శ్రీహరిపురం ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకమరాజు పేర్కొన్నారు. మండలంలోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం పర్యావరణ పరిరక్షణకు తనవంతు పాఠవాల ఆవరణలో మొక్కలు పెంపకానికి పదివేలు విలువ చేసే మొక్కలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకమరాజుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందించిన ఉపాధ్యాయుడిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురలక్ష్మి, సురేష్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ నినోను జయించడం ఎలా..?



ప్రిన్సిపాల్, సైంటిస్ట్ డాక్టర్ ఏ.కృష్ణారావు

**చంద్రగిరి, జూలై 15 ప్రభాతవార్త:**
ఎల్ నినోను జయించడంపై ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, చిత్తూరు జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపాల్, సైంటిస్ట్, కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ.రామకృష్ణారావు బుధవారం రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. మండల పరిధిలోని పుల్లయ్యగారి పల్లి, పాండురంగవారి పల్లి గ్రామాలలో ఎల్ నినో ప్రభావం నుండి వ్యవసాయ పంటలకు రక్షణ కల్పించడంపై రసాయనిక ఎరువుల వినియోగాన్ని వదలి ప్రత్యామ్నాయ జీవన ఎరువులు పచ్చిరొట్ట పంటలు, పి.ఎం.డి.ఎస్. పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా భూములను సారవంతం చేసుకోవాలన్నారు. పంటల సాగులో 15-20 రోజుల అనంతరం పురుగుల నివారణకు రసాయనిక మందులు కాకుండా ఎకరానికి 25 పసుపు రంగు జిగురు అట్టలు, 10 లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సి.విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు 'ఈ పంటను' నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భరత్ గణేష్, ప్రజ్ఞ, షారోన్, షర్మిల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు, ఫ్యాడ్లు వితరణ

**పుత్తూరు రూరల్, జూలై 15 ప్రభాతవార్త:** పుత్తూరు మండల పరిధిలోని మండల నేసనూరు మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాల నేసనూరుకు చెందిన గ్రామస్తుడు పల్లూరు ధనంజయులు పుట్టిన రోజు,అలాగే ధనంజయ భార్య శశిరేఖల దశమ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాలలోని 72 మంది విద్యార్థులకు పలకలు, ఫ్యాడ్లు వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు అన్నా నరసింహులు మాట్లాడుతూ పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ధనంజయులు తన ఆనందాన్ని విద్యార్థులతో పంచుకుని వారికి తనవంతు సహాయాన్ని అందించడం శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ కుమార్, చెంచుకృష్ణ, ధనంజయన్, రాధ, అంగన్‌వాడీ టీచరు ధనమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవ వేడుకలు



**నారాయణవనం, జూలై 15 ప్రభాతవార్త :**
స్థానిక సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం ప్రపంచ యువ నేపుణ్యాల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తిరుపతి అమర హాస్పిటల్ వైద్య నిపుణులు ఎజిఎం శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ వివేకా ప్రియదర్శిని,డాక్టర్ ప్రణీత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది జూలై 15వ తేది యువ నైపుణ్యాల దినోత్సవంను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, దాంతో పాటు రక్తదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత సెమినార్, రక్తదానం వంటి శిబిరాలను నిర్వహించడం బాగుందన్నారు. యువత పరిశ్రమలకు అనువైన నైపుణ్యాలను అంది పుచ్చుకొని ఉపాధి, స్వయం ఉపాధి, ఎంటర్ ప్రెన్యూవర్స్‌కు ఎదిగి రాష్ట్ర మరియు దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం మెగా రక్తదానం శిబిరంలో 151మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రమేష్‌కుమార్, జనార్థన్‌రాజు, రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్, ప్రసాద్, దీక్షిత, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నగరి డిడిఓగా సగిలి విజయరావు



**నింద్ర,జూలై 15 ప్రభాతవార్త :**
నగరి నియోజకవర్గ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా సగిలి విజయరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా పనిచేస్తున్న ఇందిరమ్మ బదిలీపై వెళ్ళడంతో ఆమె స్థానంలో తిరుపతి జిల్లా,పెనగలూరు మండలం యంపిడిఓగా పనిచేస్తున్న విజయ్‌రావు ప్రమోషన్‌పై నగరి డివిజనల్ డవలఫ్‌మెంట్ అధికారిగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ యస్‌డబ్లుబిసిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా యంపిడిఓ శివప్రసాద్‌వర్మ కలిసారు.

## తిరుపతి కోర్టు ప్రాంగణంలో సివిల్ డిస్పెన్సరీ ప్రారంభోత్సవం

**తిరుపతి(లీగల్), జూలై 15 ప్రభాతవార్త:**
తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సివిల్ డిస్పెన్సరీ ప్రారంభోత్సవం గురువారం(నేడు) సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.గోపిచంద్, ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథరెడ్డి సంయుక్తంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు ప్రధాన జిల్లా న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై డిస్పెన్సరీని ప్రారంభించనున్నారు. తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఈ కార్యక్రమానికి తప్పని సరిగా హాజరై విజయవంతం చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బందికి అవసరమైన ప్రాథమిక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ సివిల్ డిస్పెన్సరీ ఉపయోగపడుతుందని బార్ అసోసియేషన్ పేర్కొంది.

## తిరుపతి బార్ అసోసియేషన్ క్రీడోత్సవాలకు

న్యాయవాదులు నమోదు చేసుకోవాలి

**తిరుపతి(లీగల్), జూలై 15 ప్రభాతవార్త:**
తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షిక క్రీడోత్సవాల్లో పాల్గొనదలచిన న్యాయవాదులు తమ పేర్లను ఈ నెల 17వ తేదీ లోపు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని క్రీడల కమిటీ చైర్మన్ ఏ.కె.శివ కోరారు. క్రీడోత్సవాలను విజయవంతం చేయడానికి సభ్యులందరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభ్యులు సకాలంలో నమోదు చేసుకోవడం ద్వారా పోటీల నిర్వహణ సజావుగా సాగుతుందని తెలిపారు. తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులందరూ సహకరించి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ మారుతి హాస్పిటల్లో ఘనంగా ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం

**తిరుపతి హెల్త్, జులై 15, ప్రభాతవార్త**




స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆర్ఎస్ బ్రదర్ పక్కన ఉన్న శ్రీ మారుతీ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్లాస్టిక్ సర్జరీ విధానం, వాటి ఉపయోగాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మారుతి హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీరామరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ అనేది కేవలం అందాన్ని మెరుగుపరచడానికి చేసే చికిత్స మాత్రమే కాదని, ప్రమాదాలు, కాలిన గాయాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, క్యాన్సర్ అనంతర పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు, చేతి గాయాలు వంటి అనేక క్లిష్ట పరిస్థితుల్లో రోగులకు కొత్త జీవితాన్ని అందించే ప్రత్యేక వైద్య విభాగమని తెలిపారు. శ్రీ మారుతి హాస్పిటల్లో ఆధునిక వైద్య సాంకేతికతతో అనేక రకాల పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించ బడుతున్నాయని, సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. హాస్పిటల్లో ఇటీవల కాలంలో ఎంతో క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారుతి హాస్పిటల్‌లో ప్లాస్టిక్ సర్జరీ ద్వారా విజయవంతంగా చికిత్స పొందిన శరత్(పుత్తూరు),హరి కృష్ణ (రాజంపేట),జస్వంత్ (తిరుపతి), శివశంకర్( పులివెందుల)తదితరులు పాల్గొని మాకు ఎంతో క్లిష్టమైన సర్జరీలు నిర్వహించి మేము అంగవైకల్యం లోకి వెళ్లకుండా తిరిగి మా పనులు మేము చేసుకునే విధంగా డాక్టర్ శ్రీరామరాజు మా జీవితాలను నిలబెట్టారు అని సంతోషం వక్తం చేశారు. అనంతరం శ్రీ మారుతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతీక్రిష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ సేవలు రోగుల శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని కూడా పునరుద్ధరిస్తాయని తెలిపారు. హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీరామరాజు ఆధ్వర్యంలో ఆధునిక వైద్య సదుపాయాలతో నాణ్యమైన ప్లాస్టిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ సేవలు అందుబాటులో ఉండటమే కాకుండా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాక తమ ఆసుపత్రిలో మరెన్నో విభాగాల ద్వారా పేద రోగులకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామరాజు, వారి బృందానికి వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో విజయాలు సాధించాలని డాక్టర్ మారుతి కృష్ణ, హాస్పిటల్ వైద్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారుతి హాస్పిటల్ వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యర్రావారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**యర్రావారిపాలెం, జూలై 15, ప్రభాతవార్త:**
యర్రావారిపాలెం మండలంలోని ఉదయ మాణిక్యం రెవెన్యూ పరిధిలోని రెడ్డివారిపల్లి, చింతగుంట గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం తెలిపారు.ఈ సంద ర్భంగా రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంపై చూపే ప్రభావం, తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అవగాహన కల్పించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉలవలు, ఆముదం, నువ్వులు, కంది వంటి ఆరుతడి పంటలను ఏక పంటలుగా లేదా అంతర పంటలుగా సాగు చేయాలని సూచించారు. వేరుశనగ పంటను జూలై 15లోపు విత్తితే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని, ఆ తర్వాత విత్తితే దిగుబడి తగ్గే అవకాశముందని తెలిపారు. వరి సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని, రైతు వాటాగా కేవలం రూ.168 చెల్లిస్తే సరిపోతుందని, ఇందుకు ఆగస్టు నెలాఖరు వరకు గడువు ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నళిని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందుతుంది



**రేణిగుంట, జూలై 15 ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం నగదు అందుతుందని రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ నగర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం అర్హులైన ప్రతి విద్యార్థికి అందించడమే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రధాన అజెండాగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తల్లికి వందనం పథకంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధికి అర్హులైన విద్యార్థుల బ్యాంకు పాసు పుస్తకాలు ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లిస్టు నందు ఏవైనా లోపాలు ఉంటే ఆయా ప్రాంతాలకు చెందిన సచివాలయాల్లో సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన లిస్టు నందు తమ పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలన్నారు.

